# శకునఫలం

"తల్లీ నిన్ను దలంచి టీ కప్పు చేతన్ బూనితిన్..." బావ సరస్వతిపటం ముందునిలబడి మహా భక్తి శ్రద్ధలున్నట్టు చదివేస్తూ నన్ను చూసి ఆపేశాడు. నేను కేలండరు కాగితం చింపుతుంటే చూసి "మార్చి! ఇంక పదహారు రోజుల్లో పబ్లిక్ పరీక్షలు" అన్నాడు ఆందోళనగా!

మా బావ మార్కులని అత్తెసరు మార్కులంటారు. ఇంగ్లీషు 34½. తెలుగు 35½... ఇట్లా ఉండేవి వాడి మార్కులు. కాని "వడ్డించే వాడు మనవాడయితే..." అన్నట్లు మా బావ మేష్టర్లంటే (దొంగ) వినయ విధేయతలు చూపేవాడు, మేష్టర్లు మావయ్య కనుసన్నలలో మెలిగే వాళ్ళు కావటం చేత, లెక్కలలో క్వార్టర్లీ పరీక్షలలో సున్నా వచ్చిన బావకి పెద్దపరీక్షలలో 36, మార్కులొచ్చాయి. అదే వరస ఎప్పుడూను!

కేలండరు మీద 'మార్చి' కనపడినప్పుడల్లా మా బావకి దడ ఒణుకూ వచ్చేవి. మార్చిలో ప్రతి రోజూ ఒక బిందెడు టీ 'స్వాహా' చేసేవాడు బావ. నేను సంవత్సరమంతా చదివేను కనుక 'మార్చి' చదువు నాకనవసరం. అందరూ నన్ను తెలివైనవాడంటారు (నేను కాదని అనుకునేను!); కనుక అదో విధమైన ధీమా! బావ పుస్తకాలు దాచేసీ, హరికేన్ లాంపులో దమురు తీసివేసీ, టీకప్పు మాయం చేసి (అది నా వంతు లాభకరమే. అప్పుడు బావ టీబిందె నోట కరుచుకుని తాగేవాడు. "గంటకు పది కప్పులు తాగేస్తా" అని నేను అనుకుందుకు అవకాశం ఉండదు!) ఏడిపించేవాణ్ణి. బావ ఇంగ్లీషు పద్యాలు చూడకుండా పలకమీద వ్రాసే వాడు ఒప్పారాలేదో చూద్దామని. ఒక పద్యంలో '*Be hold her Single in the field*' అని ఉంది. అందులో *Be* చెరిపేసి "నా నా *Hold her single in the field*" అని రాసేత్తు మరిపోయిందా!" అన్నాడు.

## వ్యాఖ్య

బావ తన పోటుగుమాలిన ఇంకా ముందుకు పొడిగించాడు. ఇలాంటి గొడవలు కొల్లలు!

* * *

మర్నాటి ముసుగులోంచి తొంగి చూశాను. బావ నోరుపూర్తిగా తెరిచేసి (ఇంకా పూర్తిగా తెల్లవారలేదు, లేకపోతే ఎన్ని ఈగలు ఆ నోట్లో ప్రవేశించి హరీమనేవో!) ఒణుకుతూ కూర్చొని అటుచూస్తున్నాడు. నేను నవ్వితే మరి ఆ చరిత్రాత్మకమైన పోజును చూసేభాగ్యం ఉండదనే భయంతో పొట్టపగిలే నవ్వు ఆపుకున్నాను. పదినిమిషాలు గడిచాయి. బావ కదల్లేదు. బావ చూసే భయంకర దృశ్యంఏమిటి? రాత్రి బిందెడు టీ స్వీకరించి కూడా ఎనిమిదిన్నరకే ముసుగు తన్నినందుకు వాడి నిద్ర భంగమౌతు చేసే సదుద్దేశంతో సాయుధుడై ప్రవేశించేమావయ్యా? మావయ్య లేడే! లేక పరీక్ష భూతం ఉరిమిందా? (ఆ రోజే ఇంగ్లీషుపరీక్ష). అదీ కాదే మరేమిటి?

బావ పదినిమిషాలు కళ్ళని కష్టపెట్టి పిండిన కష్టార్జితం కన్నీటిని క్రిందికి విడిచేశాడు నా కేసి తిరిగి. ఏదో చెప్పబోయాడు. మాట రాలేదు. ఆ భయంకర దృశ్యం కేసి చెయ్యి చూపాడు. ఏమిటది! వరసపుతుల కంటబడ్డానని సిగ్గువల్ల కాబోలు తల వంచుకు పోతున్న మరో ఇల్లాలు తెల్లపిల్లి! నాకు విచారం కలిగింది, లేవగానే పిల్లిని చూశాడని కాదు (నాకు శకునాల్లో నమ్మకంలేదు), అట్లాగని బావ అంత బాధపడుతున్నాడని. బావ ముహాంలో! చూశాను మూతి వంకరగా పెట్టి.

బావ గోదావరి వరదలలో కొత్త మేత కొట్టుకుపోయిన ఆసామీలా ముహాంపెట్టి కన్నీరు కార్చాడు. 'ఇవాళ నాకేదో గండంఉంది" అన్నాడు అతి కష్టంమీద. నేను నవ్వుతూ "మహా అయితే మావయ్య 'హిందూ' చదివిస్తాడు. అంతకన్న ప్రమాదం ఏముంటుందిలే" అన్నాను. బావ ఇంగ్లీషు చదవటం కుంటివాడి నృత్యంలా చూసేవారికి మంచి వినోదకరంగానూ, వాడికి ప్రమాదకరంగానూ

(40 వ పేజీ చూడండి)

లేదు. క్షణక్షణానికీ రూపం మార్చి వేసే మబ్బుల్ని నమ్ముకుంటే అయినట్టే. అవిగో, దూరాన గంభీరంగా, నిశ్చలంగా, దృఢంగా తలలెత్తుకుని నిలబడిన పర్వత శిఖరాలు! వాటిని నా లక్ష్యాలుగా పెట్టుకుంటాను. ఆ శిఖరాలు ఎంత అందంగా, ఎంత ఉన్నతంగా, దృఢంగా ఉన్నాయి! వాటిని చూస్తుంటే నాలో ఎంత ఉత్సాహం, ధైర్యం కలుగుతోంది! శిఖరంనుంచి శిఖరానికి పరుగులు తీస్తాను. అప్పుడు నా ఆనందం వర్ణించడం ఎవరి తరం?"

నీతి:- సుస్పష్టమైన, నమ్మకమైన మార్గాన్ని చరిత్రే చూపిస్తుంది. ప్రజాశ్రేయస్సును సాధించడానికి ఆ మార్గమే మనం అనుసరించాలి. ★

## ★ శకునఫలం ★

(47-వ పేజీ తరువాయి)

ఉంటుంది. నిద్రపోతున్న 'మావయ్య బెత్తం' ఎప్పుడు కళ్లు తెరిచి చిందులు తొక్కుతుందో నన్న భయం వాడి కంఠంలో గంతులు వేయడంచేత ఆ కంఠంలో ఏడుపు ధ్వనిస్తూఉండగా, వాడు ఆ ఆపత్సమయంలో ఒచ్చిన మాటలు కూడ మరిచిపోతాడు. ఐ ఎస్ ఈజ్ అనేది మరిచిపోతాడు. "డి ప్రెసిడెంట్ ఐ ఎస్ మేకింగ్... బాబోయ్" అంటాడు రెండో దెబ్బపడే ప్రమాదాన్ని పసికట్టి.

బావ నా అపహాస్యాన్ని అసహ్యించుకున్నా సహించి అన్నాడు. "పరీక్షలలో లేవగానే పిల్లినిచూస్తే నూటికి ఐదుమార్కులు తగ్గిపోతాయిట" "నాకు లేని ఏడుపు నీకు మాత్రం ఎందుకు?" అన్నాను నేను.

నీకేం! నీకు ఏడైభై మార్కులో రావలసింది అరవై ఐదువస్తాయి. నాకు ముప్పైఐదు ఒచ్చేవి.." విచారభావంతో బావగొంతు బొంగురుపోయి ఆగిపోయింది. "పిల్లినిచూడకపోయినా పేసయిపదుస్తా వేమిటి! ఇప్పుడు నువ్వు చదివినాపిల్లిని చూడడంవల్ల ఫేలయిపోవనే నదభిప్రాయం, సానుభూతి, సెప్టెంబరుకు సహాకారం......" నిలువుటద్దంలో నాన్నగారు నవ్వుతున్నారు. నేను నోరు మూసుకున్నాను. పరీక్షలలో ప్రతిరోజూ లేవగానే కనపడేది ఆ పిల్లి, రెండుపిల్లల కన్నతల్లి. "పుణిస్త్రీయేకదూ, ఫరవాలేదు." అని బావకు అభయమిచ్చాను.

* * *

మార్కులు తెలిశాయి. నాకు అన్నీ డబ్భైపైనే వచ్చాయి. అన్నీ ఫస్టుమార్కులే. ఎప్పుడూ అన్సరు పేపరుమీద 'నలభై' చూడని బావకి అన్నీ నలభైఐదు పైన వచ్చాయి. "యూనివర్సిటీ ఫస్టుకీ నీకూ ఎంత తేడా?" బావ అడిగాడు. "ఇంక పదహారుమార్కులొస్తే నాది యూనివర్సిటీ ఫస్టు" నేను ఉత్సాహంగా అన్నాను. "పిల్లిని చూడకపోతే తప్పకుండా ఒచ్చేది." బావ బాధగా అన్నాడు. నామార్కులుచూసి బావఏనాడూ ఈర్ష్యచెందలేదు. ఇప్పుడు సానుభూతిచూపిస్తున్నాడు నాకు యూనివర్సిటీ ఫస్టు రాలేదని. నాకు గుండెల్లో ఏదోచురుక్కున తగిలినట్లయింది. బావ చెప్పింది నిజమేనేమో! "కాదు" అని సరిపెట్టుకున్నా. ★

## దత్తుడు

(12వ పేజీ తరువాయి)

"ఇంతకాలం నాకోసం లోటుం దనుకున్నానులే. బహుశా పొరపాటుపడ్డానేమో. ఇంతకీ ఆ అమ్మాయి కిష్టమని నీకెలా తెలుసు? నీతో చెప్పిందా?"

"నోటితో చెప్పాలిటోయ్, దివలాయ్! ఆచూపే చెబుతోంది. అనవసరంగా భయపడకు. ఆ అమ్మాయి నిన్నుతప్ప ఇంకొకర్ని చేసుకోదు."

'సరిసరి అదికూడానా!' అని గొణుక్కుంటూ తన గదిలోకిపోయి తిరిగి బోడ్ పాసు తీశాడు. కాని బోడ్ పాసుకూడా అతనికి సంతోషాన్ని కలిగించలేకపోయాడు. ఇంతలో 'ఏమండీ' అంటూ ఆ లతమ్మ వచ్చింది. ఆమె 'ఏమండీ' అని దీర్ఘాలు తీస్తూ పిలిచినప్పుడల్లా అతనికి క్వినయిన్ మాత్ర మింగినట్లే వుంటుంది.

"సరుకులన్నీ తెచ్చేశానుగా!" అన్నాడు.

"అది సరే. దానికేంతయినది. అకాంటు కొంచం చెప్పాల్సింది. ఆవిడివన్నీ పాపం జాగ్రతగా పద్దు వ్రాసుకుంటుంది."

"ఈ లక్షణంకూడా వుందీ! పోరి భగవాన్లా" అనుకున్నాడు. ఆ అనుకున్నది తనలో అనుకుంటే తీరిపోయేది. కాని పైకి గట్టిగా అనుకున్నాడు.

"ఏమిటీ!" అందామె.

"అబ్బే, ఏమీ లేదూ. ఇంతవరకూ నాకు మందమతిరోక్కటే లేదనుకున్నా. కాని ఇప్పుడుచూస్తే ఆ లక్షణంకూడా నాలో వున్నట్లుంది. మీపద్దు మరిచిపోయాను."

"పోన్లెండి, ఫరవాలేద"ంటూ వెళ్లిపోయింది. అది కాస్త నయమనుకున్నాడు. కాని ఎంతకాలం పోన్లెండని వూరుకుంటుందో అతను వూహించుగోలేకపోయాడు. ఆమె ఆ విధంగా ఎందుకు ప్రవర్తిస్తుందో అతని కర్థం కాలేదు. తనని బానిస చేసే బాధ్యత ఇప్పటినుండి పైన వేసుకుందా? లేక తన పిన్నిలాగే యీవిడికి ఇది అలవాటా?

అతనికి విధిమీదా, విచిత్రాలమీదా నమ్మకం లేదు. కాని యీ సమయంలో ఏదైనా విచిత్రం జరిగి తనావూరినుండి వెళ్లిపోగలిగితే బాగుండుననుకున్నాడు. మర్నాడతనిపేర నో టెలిగ్రాం వచ్చింది ఆఫీసునుండి. ఆఫీసులో ముగ్గురు హఠాత్తుగా మెడికల్ లీవు మీద వెళ్లిపోయారుట. శ్రీనివాసరావు కత్యంతరం లేకపోతే సాధ్యమయినంత త్వరగా వచ్చి పనిలో చేరవలసిందని వుంది. అతను వెనుక చాలాసార్లు ఆఫీసుకి యీ విధంగా అక్కరకు వచ్చాడు. ఈసమయంలో ఇలా టెలిగ్రాం రావడంతో శ్రీనివాసరావెగిరి గంతేశాడు. అమాంతంగా పట్నంపోయి ఆఫీసరు బట్టతలపై ముద్దు పెట్టుకోవాలనిపించిం దతనికి. ఆ టెలిగ్రాం పుచ్చుకుని 'పిన్నీ' అంటూ లోపలికి పరిగెత్తాడు. ★